# గంధోళిగాడు

కంభంపాటి రామగోపాలకృష్ణమూర్తి

★

క్రథ ఆరంభించాడు. అప్పటికప్పుడే పదిగంట లయిపోయింది. జనమంతా పగలు పాటు పడ్డవారేమో అప్పుడే నిద్రపాటుకి ఊగుతున్నారు, కాని మాబోటిగాళ్ల కొందరుమాత్రం కుతూహలంకొద్దీ మేల్కొనే ఉన్నారు.

సురస ఆంజనేయులుని మ్రింగుటవరకూ వచ్చింది. అంతట్లో వాడికేం తోచిందో తటాలున ఉన్నవాటిని ఓ పక్కకి పెట్టి కొత్తరకం బొమ్మల్నెక్కించాడు. అవి తండ్రీకొడుకులట. అవింకా యెక్కాయో లేదో అప్పుడే పరస్పర హస్తసంఘాతములతో సభంతా కలకలమనిపోయింది. నేనొక వింతగా చూస్తున్నాను ఏమిట్రా ఇదని, నాకేం తెల్సు ?

అంతట్లో తండ్రి కొడుకుని బుర్ర గోరిగించుకోరా నాయనా ! అన్నాడు.

కొడుకు : మా అమ్మా నేను చేయించుకుంటామురా బాబూ, దాన్ని ముందు చెయించుకోమనరా అన్నాడు.

తండ్రి : అల్లా అనకూడదురా వెధవా, నేనింకా ఉన్నానుగా.

కొడుకు : ఓరి నువ్వున్నావుకన్కనేరా బాబూ, మంగలిని తీసుకొచ్చావు. లేకపోతే నేను వెళ్ళకలనురా ? నా కన్న మాసి ఏడుస్తోందిరా అన్నాడు.

ఇంక నవ్వులేమిటో చెప్పలేను సభలో, నేను ఎవడురా బొమ్మ. ఏమిటి రామాయణ భారత భాగవతాల్లో లేదా అని పరిపరివిధాల మనసు పోయి ఆలోచిస్తున్నా.

ఇంతట్లో ఒకడు ఒరే అబ్బాయీ ! ఓరి లెగరా ! గాంధోళిగాడురా ! ఆడుతున్నాడు అన్నాడు.

ఈ సంభాషణలోనే తెల్సింది వాడి పేరు గాంధోళిగాడని.

పేరైతే తెల్సింది కాని మనస్సుకి మాత్ర మాందోళన తప్పలేదు. పేరేమిట్రా ? తెలుగా ? ఇంగ్లీషా ? హిందీనా ? లేక ఏమా ? అని యోచిస్తున్నా. అడిగాను పక్కవాళ్ళని. వాళ్ళ మొహం! ఎవళ్లో డబ్బిచ్చి వేయిస్తామంటే చూడదమంటే చూస్తున్నారు కాని వాళ్ళకి తెలుసునా ? ఏడ్చునా ?

సరే యింటికి వచ్చా. నిఘంటువులు తిరగవేస్తున్నా తేలింది కాదు. తేలడాని కిదేమన్నా గ్రాంధ్యము కన్కనా, పోనీ దేనికి దేశీయముగా గాని గ్రామ్యముగాకాని వాడబడుతుందో అని యోచించా.

చివర కొకచోట రాశాడు గ్రంధారి అని ఒక మహాపురుషుణ్ణి హేళనచేస్తూ.

అంతట్లో మన గాంధోళి జ్ఞాపకానికొచ్చాడు. సరే కుదిరిందిరాబాబూ అనుకొనిమనస్సుస్థిరపరచుకొన్నాను. గ్రన్ధారి అంటే ప్రకృత కధకు అడ్డ మొచ్చేవాడు. లేదా పాపం పగలంతామానం పని చేసుకొని రాత్రి ఆట చూడడాని కొచ్చినవాళ్ళ జోగుల దేవతల గ్రన్ధాని కడ్డమొచ్చేవా డనుకోండి ! ఇది వీడి పూర్వోత్తరం.

ఇంకొక చిన్న విషయం : ఈ గ్రన్ధారినే మహాకవి కాళిదాసు ప్రధాన నాటకమైన శాకుంతలలో "విదూషకుడు" అని వాడాడు. మృచ్ఛకటికలో మైత్రేయుడని వాడా డొక కవి. మన తెనుగు నాటకాలలోకూడా సామాన్యముగా ఏ బఫూన్ పేరుతోనో మనవాడు దర్శన మిస్తూనేవుంటాడు. అదికాక మనవాడు లేనిదే దేనికీ శోభ లేదు.

నాటకాల్లోకూడా వీణ్ణె గాంధోళిగాడనే వాడకూడదా అంటే: వాడకుండ దానికికూడ కారణము లేకపోలేదు. ఏమంటే ? కొందరు శ్రోత్రియులు అన్నసారమైన గంజిని త్రాగు టారోగ్యమని తెలిసుండీ దానిని గంజి అంటే పిల్లలు త్రాగరనో, లేక అల్లా అంటే నలుగురిలో గంజి తాగడ మేమింటారనో "తరవాణీ" అంటారు. దీనికి శ్లోకముకూడా సృజించారు. "శరధం తరవాణీ శర్మదంతే" అని.

తోలుబొమ్మల్లోని గంధోళిగాడే నాటకాల్లోని విదూషకుడు.